www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్ కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

సంపుటి : 14 | సంచిక : 29 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 22,బుధవారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3

Volume : 14 | Issue : 29 | Rangareddy | Editor : Yela Purushotham | 22,Wednesday,April,2026 | Pages : 4+ | Price : 3/-

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## కబడ్దార్ అజయ్ తుమ్మల గురించి మాట్లాడితే సహించేది లేదు

### కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుభిక్షంగా వున్నారు: కాంగ్రెస్ నాయకులు బోడపూడి రాజా



ఖమ్మం: (నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 21,ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బోడపూడి రాజా మాట్లాడుతూ మాజీ మంత్రి పుట్టినరోజు పేరిట పార్టీ ప్రోగ్రాం చేసుకున్నారు . పోయిన పది సంవత్సరాలనుండి ఏమి చేసారు ? కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుభిక్షంగా వున్నారు . మీకు భగవంతుడు ఇచ్చిన ఆరోగ్యాన్ని ఇప్పటికయినా మంచి కోసం వాడండి . మీరు చేసిన ఆరాచకం ఇంకా ప్రజలు మర్చిపోలేదు . మీరు పోలీసులని వాడుకున్నట్లు ఎవ్వరూ వాడుకోలేదు . పోలీసులకి విలువలు లేకుండా చేసారు . పది కన్షన్సీల్లో మీరు ఎక్కడైనా నించోండి మీ పై తుమ్మల దాకా ఎందుకు నేను చాలు . గతంలో మేము పెట్టిన ఫ్లెక్సీలు తీయించారు.. మరి మీరు పెట్టారు కదా మేమేమైనా అన్నామా !రఘునాథపాలెం మండలంలో నాపై కేసులు పెట్టారు . మమ్మల్ని మీరు ఇబ్బంది పెట్టినట్లు తుమ్మల ఇబ్బంది పెట్టారా . రాబోయే జడ్పీటీసీ ,ఎంపీటీసీ ల్లో పోటీ చేసి అభాసుపాలు కావడం తప్ప ఏమి లేదు . బిఆర్ఎస్ చేసినట్లు మేము చేస్తే మిమ్మల్ని ఉరికించి కొట్టె పరిస్థితి తెచ్చుకోవద్దు .మీకేమైనా సమస్య ఉంటే చెప్పండి మేము చేసిపెడతాం . కబడ్డార్ అజయ్ తుమ్మల గురించి మాట్లాడితే సహించేది లేదు . పెద్దాయన దాకా అవసరం లేదు నీకు నేను చాలు నీకు దమ్ముంటే నామీద గెలువు . ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు , నాగేశ్వరావు లు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన పవర్ లిఫ్టర్ శివశంకర్‌కు సన్మానం

### కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నగర నిజం ప్రతినిధి):క్రీడలు శారీరక, మానసిక వికాసానికి మాత్రమే కాకుండా వ్యక్తుల మధ్య, రాష్ట్రాల మధ్య, దేశాల మధ్య కూడా అవినాభావ సంబంధాలను నెలకొల్పడంలో కీలక పాత్ర పోషిస్తాయని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు.ఇటీవల సనత్‌నగర్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో మూసాపేట హనుమాన్ వ్యాయామశాల తరఫున పాల్గొన్న పాతపల్లి శివశంకర్ 59 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు.ఈ సందర్భంగా మంగళవారం కూకట్పల్లిలోని శ్రీ హేమ దుర్గా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శివశంకర్ మర్యాదపూర్వకంగా బండి రమేష్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ శంకర్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తూము వేణు, శ్రీనివాస్, రామారావు, అక్బర్, నరేందర్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం







కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నగర నిజం ప్రతినిధి): ఎస్ఎల్ఎన్ గ్రూప్ వ్యవస్థాపక అధికారి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జాలిగం రాకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని బేగంపేటలోని దేవనార్ అంధుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఎస్ఎల్ఎన్ గ్రూప్ దర్శకురాలు తోట శాంతి మరియు టాపర్స్ బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంధ విద్యార్థులకు భోజనం వడ్డించి, వారితో కలిసి రాకేష్ సరళంగా తన జన్మదినాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో, ముఖ్యంగా పిల్లలతో ఆనందాన్ని పంచుకోవడం కంటే గొప్ప వేడుక మరొకటి లేదని, సేవ ద్వారానే జన్మదినానికి నిజమైన అర్థం వస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఎన్ గ్రూప్ అధినేత్రి కిరణ్మయి, ప్రధాన దర్శకులు భాస్కర్ రెడ్డి, నరేందర్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నగరనిజం

# జిల్లా అనుబంధం

## నేలకొండపల్లిలో మొక్కజొన్నల కొనుగులు కేంద్రాన్ని ప్రారంభించనున్న దయాకర్ రెడ్డి



ఖమ్మం : (నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 21,ఉదయం 10.00 గంటలకు నేలకొండపల్లి మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నాచేపల్లి సొసైటీ లోని బౌద్ధ స్తూపం వద్ద మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించానున్నారు. కావున ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల చైర్మన్ లు, డైరెక్టర్ లు, సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు పాల్గొనగలరని మనవి. వెన్నపూసల సీతారాములు చైర్మన్ - నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ ,21,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డు సంగుపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల పోషవ్వ మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 5000/ రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగిని లక్ష్మణ్,బాగమల్ల మల్లేశం, మన్నే కృపానందం, బక్కోళ్ల యాదగిరి,బడే సత్యనారాయణ ఆర్. ముత్యాలు, బడే రవి, మన్నే బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం సందర్శించిన జాలిగం రాకేష్





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నగర నిజం ప్రతినిధి):వేసవి ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జాలిగం రాకేష్ నేడు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం నిర్వహించే సేవా కార్యక్రమాలు సక్రమంగా కొనసాగాలని, ఎండల నుంచి ఉపశమనం కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.అక్కడికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఆయన, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

# అంగడిపేట్ హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ ,21,(నగర నిజం): గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద మంగళవారం ఆకుల రాజు జ్యోతి దంపతుల సౌజన్యంతో పులిహోర పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్ మాట్లాడుతూ అందరికీ హనుమాన్ స్వామి అనుగ్రహం ఉండాలని ప్రతి మంగళవారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి ఉండాలని అన్నారు. అనంతరం కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి మంగళవారం దాతల సహకారంతో పులిహోర పంపిణీ చేయడం జరుగుతుందని ఈ వారం ఆకుల రాజు జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ చేయడం జరిగిందని వారికి వారి కుటుంబానికి అనుమాన స్వామి నిండు అనుగ్రహం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 2 వ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్, మాజీ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు,నాయకులు బచ్చు రవీందర్, అత్తెల్లి రాజేశం,నంగునూరి విజయ్, చంద్ర శేఖర్, కైలాస ప్రశాంత్, మోచే ప్రభాకర్ ,భక్తులు, ఆకుల రాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నల్ల సంజీవరెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నగర నిజం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ వైస్ చైర్మన్, ఐఎన్టీయూసీ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్ల సంజీవరెడ్డి 67వ జన్మదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా హైదర్‌నగర్ పరిధిలోని కార్యాలయంలో నాయకులు ఘనంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మియాపూర్ మయూరి నగర్‌లోని ఆశ్రయ వృద్ధాశ్రమం మరియు అనాథ పిల్లల ఆశ్రమంలో వృద్ధులకు, చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేయడం అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐఎన్టీయూసీ ప్రతినిధులు మరియు మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ అధ్యాపక కార్యవర్గం ఏర్పాటు:టిజిఆప్ట

**యూనివర్సిటీ అధ్యక్షులుగా డా. సి హెచ్ చంద్రయ్య**



బాచుపల్లి ఏప్రిల్ 21 ( నగరనిజం) తెలంగాణ అల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం అధ్యాపకుల సంఘము (టిజి ఆప్ట) అద్వర్యంలో మంగళవారం సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం లో యూనివర్సిటీ కమిటీ నియమించడం జరిగింది. వివిధ రకాలుగా పనిచేస్తున్న అధ్యాపకులు పార్ట్ టైం( అవర్ బేసిస్), గెస్ట్ పాకల్టీ, ఏకమొత్తం పాకల్టీ లుగా పనిచేస్తున్నారు. అందరికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం ప్రతి అధ్యాపకునికి నెలకు 50000 జీతం కన్సాలిడేటెడ్ పేమెంట్ ఇవ్వాలని, ఇంత వరకు టీజీఆప్ట చేసిన, చేస్తున్న ప్రయత్నాలు ప్రభుత్వ స్పందన వివరించి అధ్యాపకుల సమిష్టికృషి వల్లనే లక్ష్యం చేరుకొంటామని దిశానిర్దేశం చేయడం జరిగింది. అనంతరం యూనివర్సిటీ కమిటీ నియమించడం జరిగింది. అందరి ఆమోదంతో సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ (టీజిఆప్ట -ఎస్ పి ఆర్ టియూ) అధ్యక్షులుగా డా.సి హెచ్ చంద్రయ్య, ప్రధాన కార్యదర్శగా డా. ఎం. రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లు గా డా. ఎన్ శ్రీనివాసన్, డా.షేక్ హసీన, డా. రవీందర్ నాయక్, డా. రాయల హరిచంద్ర, డా మంచాల మహేశ్వర్ లను అందరి అధ్యాపకుల ఆమోదంతో నియమించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టి జి ఆప్ట రాష్ట్ర కార్యవర్గం నూతనంగా ఎంపికైన యూనివర్శిటీ కమిటీకి అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలుపుతూ అధ్యాపకుల సంక్షేమం కోసం పనిచేయాలని మీకు రాష్ట్ర నాయకత్వం ఎల్లవేళలా తోడుగా ఉంటుందని, ప్రజాప్రభుత్వంలో అడ్మినిస్ట్రేటివ్ ధికారులతో ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటూ అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించుకునేలా పనిచేయాలని టీజీఆప్ట రాష్ట్ర కార్యవర్గం సూచించింది.

# ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలి

**ప్రజ్ఞాపూర్ బీజేపీ యువ నాయకులు సల్ల శ్రీనివాస్**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ ,21,(నగర నిజం):గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో మన గెలుపు కోసం వార్డులలో ఇంటింటికీ తిరిగి మేము గెలిస్తే ఇల్లు లేని వారికి ఇల్లు ఇప్పిస్తామని ,రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు ఇప్పిస్తామని వార్డులలో డ్రైనేజీ , కరెంట్ సమస్య గాని ఉంటే సమస్యలను పూర్తిగా నిర్మూలిస్తామని ప్రజలకు ఎన్నికల సందర్భంగా అనేక వాగ్దానాలు చేసి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలుపొందిన కౌన్సిలర్ లు ప్రజా సమస్యలు తీర్చాలని బీజేపీ నాయకులు సల్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మనము ఓట్లు కోసం ఏరకంగా ఐతే ఇంటింటికి తిరిగామో గెలిచిన తర్వాత కూడా మన వార్డు లో ప్రతి ఇంటికి వెళ్లి ఏమేమి సమస్యలున్నాయో తెలుసుకొని మనం వాగ్దానం చేసినట్టు సమస్యలు తీర్చవలసిన బాధ్యత మన పైన ఉందని గెలిచిన కౌన్సిలర్ గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఏవైనా సమస్యలు ఉంటే గెలిచిన కౌన్సిలర్ కి చెబుతారు.తప్ప డైరెక్టుగా ఆఫీస్ కి వెళ్ళి అధికారులకు చెప్పారు. గెలిచిన కౌన్సిలర్ సమస్యని రాసుకొని లేదా సమస్య ఉన్న వార్డు ప్రజలను సంబంధిత అధికారి దగ్గరికి తీసుకెళ్లి సమస్యని పరిష్కారించాలి. కానీ మీరు అక్కడికి వెళ్ళండి ఇక్కడికి వెళ్లండి అని చెప్పడం కాదు. నెలకు ఒక్కసారి వార్డు లో ఒక్కొక్క గల్లీలో ఒక్కొక్క రోజు సమస్యలపై మీటింగ్ పెట్టవలసిన అవసరం ఉన్నది. ముఖ్యంగా 5వ వార్డులో ఎన్నికల సందర్భంగా బీజేపీ అభ్యర్థి గా మేము ఓట్ల కోసం గుండన్న పల్లి , ఉస్మాన్ నగర్ , రోడ్డుపైన హోటల్ వెనక గల్లీలో మరియు ముఖ్యంగా ఎస్సీ కాలనీలో ఇంటింటికి వెళ్లినప్పుడు అనేక సమస్యలు వార్డు ప్రజలు చెప్పినారు. ప్రజల సమస్యలు తీర్చవలసిన బాధ్యత గెలిచిన కౌన్సిలర్ పై ఉన్నదని తెలిపారు.అందుకని వార్డు లలో ప్రతి నెలకొక్కసారి వార్డులో పర్యటన చేసి వార్డ్ సమస్యలను రికార్డ్ చేసుకొని అధికారుల దృష్టికి తీసుకుపోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.

# స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన బాల్యమిత్రులు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్, 21,(నగర నిజం): చిన్ననాటి నుంచి ఆడిపాడి, చదువుకున్న స్నేహితుడి అకాల మరణాన్ని ఆ మిత్ర బృందం జీర్ణించుకోలేకపోయింది. ఆ స్నేహితుడి కుటుంబానికి ఎలాగైనా అండగా నిలవాలని భావించి అందరూ కలిసి మంగళవారం రూ.50 వేల చెక్కుతో పాటు 150 కిలోల బియ్యాన్ని మిత్రుడి కుటుంబానికి అందజేసి తమ స్నేహాన్ని చాటుకున్నారు. గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ కు చెందిన జెయాల యాదగిరి అనే మిత్రుడు రెండు సంవత్సరాల క్రితం సంగాపూర్ రింగు రోడ్డు సమీపంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంభ సభ్యులు ఎన్నో డబ్బులు వెచ్చించి అప్పటి నుంచి చికిత్స అందిస్తున్నా ఆరోగ్యం కుదుటపడలేదు. ఆదివారం అనారోగ్యంతో బాధపడుతూ యాదగిరి చనిపోయాడు. అతనికి భార్య, కొడుకు తల్లితండ్రులు ఉన్నారు. మిత్రుడి మరణాన్ని తెలుసుకున్న అతని 1995 - 96 ఎస్సెస్సీ బ్యాచ్ మిత్రులందరూ కలిసి మంగళవారం యాదగిరి కుటుంబానికి రూ.50 వేల చెక్కుతో పాటు ఒక క్వింటాల్ నర బియ్యాన్ని అందజేశారు.

# ఎల్బీనగర్ టౌన్ ప్లానింగ్ అధికారుల అత్యుత్సాహం



హస్తినాపురం డివిజన్ ఏప్రిల్ 21 (నగర నిజం) గత ఎనిమిది సంవత్సరాలుగా హస్తినపురం,జెడ్పి రోడ్డు సర్వే నెంబర్ 58/1 లో వెయ్యి గజాల ప్లాట్ ను మూడు విభాగాలుగా విభజించి 300 గజాల ప్లాట్లు లో సర్వీసింగ్ సెంటర్, వెదురు కర్రల షాపును ఏర్పాటు చేసుకొని కవిత, కృష్ణవేణి జీవనోపాధి పొందుతున్నారు. అకస్మాత్తుగా ఎల్బీనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగము అధికారులు వచ్చి సర్వీసింగ్ సెంటర్, వెదురు కర్రల షాపును ను కూల్చి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 60 లో అనుమతులు లేని నిర్మాణాలు జరుగుతున్న అధికారులు చూసి చూడనట్టేవారిస్తున్నారని కేవలం బడుగు,బలహీన వర్గాలు చెందిన తమ పై అధికారులు ప్రతాపం చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సర్వే నెంబర్ 60 లో అనుమతులు లేని నిర్మాణాలు జరుగుతున్నాయని నోటీసులో ఉన్న అధికారులు మాత్రం 58 లో కూల్చి వేయడం ఏమిటని బాధ్యతలు ప్రశ్నించారు. జిహెచ్ఎంసి అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని తమ జీవనోపాధిని కోల్పోయామని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.సర్వ నెంబర్ 58 లో తమ ప్లాట్ పక్కన ఉన్న స్థలాలకు నిర్మాణం చేసుకోవడానికి అనుమతించిన జిహెచ్ఎంసి అధికారులు తమకు మాత్రం ఇవ్వడంలేదని బాధితులు ఆరోపించారు.

# తెలంగాణ రాష్ట్రానికి జాతిపితగా ప్రొఫెసర్ జయశంకర్ సార్

**తీర్మానం చేసిన బీసీ కుల సంఘాలు నాయకులు**



హైద్రాబాద్ ఏప్రిల్ 21 ( నగరనిజం న్యూస్):తెలంగాణ రాష్ట్రానికి జాతిపితగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని బీసీ కుల సంఘాలు నాయకులసమావేశం తీర్మానంచేసింది.మంగళవారం అంబర్ పేట్ బీసీ కార్యాలయం ఆవరణలో జరిగిన సమావేశం బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి మాట్లాడుతూ అడుగడుగునా కార్మికులకు అన్యాయం జరుగుతున్నది. తెలంగాణ తెచ్చినది ప్రజల కోసం నీళ్లు, నిధులు, నియామకాలు, సక్రమంగా జరగాలని గౌరవ పెద్దలు కీర్తిశేషులు ప్రొఫెసర్ కొత్త పల్లి జయశంకర్ గారు ముందే చెప్పారు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసిన మహనీయుడు అని కుందారం గణేష్ చారి కొనియాడారు. 1957 ముల్కి ఇడ్లీ,సాంబార్ ఉద్యమం మొదలుకొని 1968 తొలిదశ, మలిదశ ఉద్యమం 2000 నుండి తన ప్రాణం లో ఊపిరి ఉన్నంతకాలం తెలంగాణ కోసం పోరాటం చేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అతనిని అధికారికంగా ప్రభుత్వము తెలంగాణ జాతిపిత అని డిక్లేర్ చేయాలి అని కుందారం అనే చారి కోరారు. తెలంగాణ లో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం పక్కన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయన జయంతిని ఆయన వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని కుందారం గణేష్ ఆచారి కోరారు. జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 79 సంవత్సరాల నుండి పాలకులు అన్ని విధాల తెలంగాణకు అన్యాయం చేశారు. దీన్ని ఎదిరించి తెలంగాణ సాధించడానికి ముందున్న మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆయన జయంతిని, వర్ధంతిని అధికారిక నిర్వహించాలని కోరారు ఆయనను తెలంగాణ.జాతిపితగా ప్రభుత్వం +ూ తీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ జిల్లా, మండలాల నుండి వచ్చిన నాయకులు మంచిర్యాల బ్రహ్మం కరీంనగర్, అశోక్ చారి సంగారెడ్డి, కమ్మరి మహేష్, శ్రీపాద నరేష్, అక్కెనపల్లి శ్రీనివాస్ చారి, చేపూరి లక్ష్మణాచారి, మూడు చింతలపల్లి బాలకృష్ణ రాచపల్లి శ్రీధర్, మునిగంటి బ్రహ్మాచారి, తాటికొండ శ్రీనివాస్, యాదాద్రి కృపాచారి, మెదక్ బిక్షపతి, కృపాకర్ చారి, పాలమాకుల అశోక్ చారి, సాంబచారి, శ్రీధర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యానికి అండగా కిచెన్ షెడ్ శ్రీరంగవరం పాఠశాలలో ఘన ప్రారంభం



మేడ్చల్, ఏప్రిల్ 21 (నగర నిజం):జగతి ఫౌండేషన్ మరియు అమెజాన్ సహకారంతో మేడ్చల్ మండలం శ్రీరంగవరం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం “పాకశాల (కిచెన్ షెడ్)”ను ఘనంగా ప్రారంభించారు. విద్యా మిత్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ వంటశాల ద్వారా విద్యార్థులకు పరిశుభ్రమైన, భద్రమైన ఆహారం అందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగతి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు దుర్గాకళ్యాణి హాజరయ్యారు. గౌరవ అతిథిగా రత్న రాజా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మిద్దే సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సరిత గంగుల, దుర్గా భవాని, ఝాన్సీ రాణి, ఆద్విక తదితర వాలంటీర్లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.ఈ కిచెన్ షెడ్ ద్వారా విద్యార్థుల పోషకాహారం, ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పాఠశాల మౌలిక సదుపాయాలు బలోపేతం అవుతాయని నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యా మిత్ర కార్యక్రమం కీలకంగా మారుతుందని పేర్కొన్నారు.

నగరనిజం
www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక
22 బుధవారం,ఏప్రిల్,2026

# వనపర్తి జిల్లాలోని గొప్పగా శ్రీ శుభం గ్రూపు కార్పొరేట్ కార్యాలయం ప్రారంభం

**-సంస్థ చైర్మన్ అక్కల మధుసూదన్ గౌడ్,**

**-ఎండి భరత్ కుమార్..**





వనపర్తి: జిల్లానగర నిజం ఏప్రిల్ 21 కేంద్రంలో శ్రీ శుభం సోమవారం నాడు గ్రూపు కార్పొరేట్ కార్యాలయాన్ని గొప్పగా ప్రారంభించిన సంస్థ చైర్మన్ ఎ. మధుసూదన్ గౌడ్,,ఎండి భరత్ కుమార్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ రంగంలో వేల మంది కి ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశం అని, మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరలో మా ప్రాజెక్టులలో ప్రాపర్టీ దొరుకుతుందని, అన్ని ప్రభుత్వ అనుమతులు, డి టి సి పి, మరియు రే రా అప్రూవల్ తో జాతీయ రహదారి 44 అడ్డాకుల్ దగ్గర 14"ఎకరాల, మరియు వనపర్తి పట్టణ కేంద్రంలోని 6వ వార్డు పరిధిలో 10"ఎకరాల డిటిసిపి వెంచర్ అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ మధుసూదన్ గౌడ్ తెలిపారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

**రోడ్డు భద్రతపై నిబంధన అవగాహన తెలుసుకోవాలి**

**ప్రమాదాలను నివారించడమే మా పోలీస్ ప్రధాన లక్ష్యం**

**పెద్దమందడి: ఎస్ ఐ జలంధర్ రెడ్డి**





వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 21 పెద్దమందడి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం నాడు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై జలందర్ రెడ్డి, తెలిపారు పెద్దమందడి పెద్దమందడి పోలీస్టేషన్ పరిధిలోని ఆల్వాల గ్రామ చౌరస్తాలో పెద్దమందడి ఎస్సై జలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రహదారులపై ప్రయాణించే వాహనదారులను ఆపి, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తులు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెడుతున్నారని ఎస్సై తీవ్రంగా హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇటీవల రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతివాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని గుర్తు చేశారు. ప్రజలు పోలీసులకు సహకరించి, సురక్షిత రవాణా వ్యవస్థకు తోడ్పడాలని కోరారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి




కల్వకుర్తి,: నగర నిజం ఏప్రిల్ 21 : కల్వకుర్తి పట్టణం లోని క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఏర్పాటుచేసిన సమావేశంలో , రాష్ట్రపతి ఉత్తర్వులు వెంటనే రద్దుచేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు రాజన్న డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని పరిణయం ఫంక్షన్ హాల్లో మంగళవారం నాడు దళిత క్రైస్తవుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మకొండ రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ దళిత క్రైస్తవుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి నాగర్ కర్నూలు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పి.రాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సుప్రీం కోర్ట్ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించదని తీర్పు వెలువరిస్తే అన్ని రాజకీయ పార్టీలు మౌనం వహించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ దళిత క్రైస్తవులకు అండగా ఉండి పోరాడుతానని పిలుపునిచ్చారని పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపుతో జిల్లాలో ఉన్న ఎమ్మార్పీఎస్ నాయకులు కూడా మీకు అండగా ఉంటామని తెలిపారు. దళిత సిక్కు, బౌద్ధులకు మినహాయింపు ఇచ్చినట్టే దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని అన్నారు. దళిత క్రైస్తవుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మకొండ రాజు మాట్లాడుతూ. దేశంలో క్రైస్తవం రాకముందు ఏ విధమైన వివక్ష ఉన్నదో నేటికీ అదే వివక్ష కొనసాగుతుందన్నారు. బ్రాహ్మణ, రెడ్డి, కమ్మ, వైశ్య కులస్తులు క్రైస్తవ మతంలోకి వెళ్తే సామాజిక హోదా మారినప్పుడు కేవలం దళితులకు మాత్రమే ఎందుకు హోదా మారుతుందని ప్రశ్నించారు. అందుకే దళిత క్రైస్తవులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పోరాడి ఎస్సీ హోదా సాధించుకుందామని పిలుపునిచ్చారు. దళిత క్రైస్తవులపై అమలులో ఉన్న 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని లేదా వాటి పరిధి నుండి దళితులను మినహాయించాలని ఈ ఉత్తర్వులు దళితులకు రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛకు ఆర్టికల్ 14 15 25 లకు పూర్తిగా విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు తమ ఇష్టానుసారంగా మతాన్ని ఎంచుకునే హక్కు కలిగి ఉండాలని, ఇతర వర్గాలైన ఓ సి బి సి ఎస్ టి లకు లేని మత పరిమితులు కేవలం ఎస్సీలకే ఎందుకు విధిస్తున్నారు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు పూర్తిగా అసమానతలను ప్రతిబింబిస్తున్నాయని, చారిత్రాత్మకంగా దళితుల విద్య ఆరోగ్య పురోగతిలో క్రైస్తవ మిషనరీలు కీలకపాత్ర పోషించిన నేపథ్యంలో మతం మారినందుకు దళితులను శిక్షించేలా ప్రభుత్వ విధానాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ఏ మతంలో ఉండాలనేది వ్యక్తిగత నిర్ణయం అని దానిపై ఆంక్షలు విధించే హక్కు ఎవరికీ లేదన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత క్రైస్తవుల హక్కుల పోరాట సమితి సభ్యులు, ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు పర్యపాకుల శేఖర్, అరుణ్ కుమార్, యోహాన్, నందు, శ్రీకాంత్, శేఖర్, ఆనంద్, జ్యోతి ప్రసాద్, శివరాం ప్రసాద్, పాస్టర్లు లూకాస్, రామస్వామి, జేబి రాజు, సృజన్ వివిధ మండలాల పాస్టర్స్ సంఘ పెద్దలు యూత్ తదితను పాల్గొన్నారు.

# వార్డు ప్రజల నీటి సమస్యలను ఒక్కొక్కటిగా తీరుస్తున్న... మున్సిపల్ కౌన్సిలర్ యన్. వైశాలి రాజు గౌడ్



నగరనిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 21:వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ పరిధిలోని 26వ వార్డులో ని స్టేట్ బ్యాంక్ పక్క వీధిలో మున్సిపల్ కౌన్సిలర్ యన్. వైశాలి రాజు గౌడ్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో సబ్మర్సబుల్ బోర్ వేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు లో గత కొన్ని రోజులుగా నెలకొన్న వార్డు ప్రజల నీటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని, వార్డు ప్రజల కోరిక మేరకై అడిగిన వెంటనే స్పందించి మంగళవారం రోజు స్టేట్ బ్యాంక్ పక్క వీధిలో సమర్సబుల్ బోర్ వేయించడం జరిగిందని అన్నారు.వార్డు లో నెలకొన్న ఎలాంటి సమస్యలైనా ప్రజల కోసం, వారి కోరిక మేరకు ఎల్లప్పుడూ నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా అన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి







వలిగొండ ఏప్రిల్ 21( నగర నిజం )యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని పహిల్వాన్ పురం. మాందాపురం.నాతాళ్లగూడెం. అక్కంపల్లి.లింగరాజుపల్లి. అరూరు. వలిగొండ గ్రామాలలో ఐకెపి. పిఎసిఎస్.ఎఫ్ పీఓ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం వల్ల స్థానిక రైతులు తమ తమ వడ్లను సమీపంలోనే గిట్టుబాటు ధరకు అమ్ముకోవడం సాధ్యమవుతుందన్నారు మధ్యవర్తులు ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వ సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసుకునే అవకాశం ఉందన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు అనంతరం మార్కెట్ యార్డులో చైర్మన్ కార్యాలయం గోదామును ప్రారంభించారు మండల వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి.షాది ముబారక్.సీఎం రిలీఫ్ ఫండ్.76 చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమా నాయక్. మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రేసు బుచ్చిరెడ్డి జిల్లా అధికారులు రమణారెడ్డి.నాగిరెడ్డి.డీటీ బాలమణి తహసిల్దార్ దశరథ. ఎంపీడీవో జలంధర్ రెడ్డి. ఏపీఓ పరశురాం. అగ్రికల్చర్ అధికారి అంజనీదేవి. ఏపీఎం అంజయ్య. సర్పంచులు బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి దేశబోయిన బాలస్వామి యాదవ్. దంతూరి అండాలు అంజయ్య గౌడ్.మోటీ జంగమ్మలింగస్వామి. బొడిగే లింగస్వామి గౌడ్ వార్డు నెంబర్లు గ్రామ పెద్దలు రైతులు .వినోద నవనీత సంతోషి కావ్య. బాలమణి. బాల నరసింహ హేమలత పరమేష్. గుడిసి రాజేశ్వరి నరసింహ. బుంగపట్ల నీరజ లక్ష్మమ్మ నవనీత శ్రీను. వట్టిపల్లి శ్యామల వనగంటి రజిత బోయ శారద నాయకులు అరూరు వడ్ల మార్కెట్ ప్రారంభోత్సవంలో స్పెషల్ ఆఫీసర్ సురేష్ సీఈఓ కృష్ణ సిబ్బంది సిబ్బంది రైతులు జిల్లా నాయకులు వాకిటి అనంత రెడ్డి చిట్టేడీ జనార్దన్ రెడ్డి సర్పంచ్ సుక్క ముత్యాలు వార్డు నెంబర్లు గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు బండారు నరసింహారెడ్డి బుర్ర నరసింహ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 8 ఎకరాల తోటపై దాడి కడీలు, డ్రిప్ సిస్టమ్ ధ్వంసం

**ప్రాణభయం ఉందని బాధిత రైతు ఆవేదన -- కలెక్టర్‌కు వినతి**







వలిగొండ ఏప్రిల్ 20( నగర నిజం)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పులిగిల్ల గ్రామంలో దౌర్జన్య ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన రైతు కొమ్మిడి రాంరెడ్డి (తండ్రి సత్తిరెడ్డి)కు చెందిన 8 ఎకరాల తోటపై గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళ దాడి చేసి భారీ నష్టం కలిగించినట్లు ఆరోపణలు వ్యక్తమయ్యాయి.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, సర్వే నంబర్లు 131, 111, 112లో ఉన్న భూమిని మార్కెట్ ధరకు కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకొని తోటను అభివృద్ధి చేశానన్నారు. అయితే, నిన్న రాత్రి కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా తోట చుట్టూ ఉన్న ప్రహరీ కడీలు సుమారు 200 వరకు విరగొట్టడంతో పాటు, పైపులైన్, డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్, ఫిల్టర్ వ్యవస్థలను ధ్వంసం చేశారని తెలిపారు.ఇదే విషయంపై గతంలో కూడా తనపై వేధింపులు జరిగాయని, పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. గ్రామ పెద్దల సమక్షంలో సమస్యను పరిష్కరించేందుకు పంచాయతీ పెట్టినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఆ తరువాతే ఈ దాడి జరగడం అనుమానాస్పదమని పేర్కొన్నారు."నేను అక్కడ ఉంటే నన్ను చంపేవారు... నాకు ప్రాణభయం ఉంది" అంటూ బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. తనపై అనుమానం ఉన్న కొందరి పేర్లను కూడా మీడియాకు వెల్లడించినట్లు తెలిపారు.ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో, వలిగొండ ఎస్ఐలు వెంటనే స్పందించి దర్యాప్తు చేసి తనకు న్యాయం చేయాలని కోరారు.

# గీతం విశ్వవిద్యాలయంలో ఘనంగా ముగిసిన జనగణన-2027 మొదటి దశ శిక్షణ కార్యక్రమం



నగర నిజం సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 21:రుద్రారం ప్రాంతంలోని గీతం విశ్వవిద్యాలయం వేదికగా మూడు రోజుల పాటు నిర్వహించిన భారత జనగణన--2027 మొదటి దశ గణనదారులు మరియు పర్యవేక్షకుల శిక్షణ కార్యక్రమం మంగళవారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. ఏప్రిల్ 18, 20, 21 తేదీల్లో నిర్వహించిన ఈ శిక్షణలో గణనదారులు పాటించవలసిన విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమగ్ర అవగాహన కల్పించారు.శిక్షణ ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర జనగణన అధికారి మరియు సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ శ్రీమతి రామదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో జనగణనకు కీలక పాత్ర ఉందని, గణనదారులు చిత్తశుద్ధితో ఖచ్చితమైన వివరాలను సేకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గణాంక పరిశోధకురాలు (ద్వితీయ శ్రేణి) సుమిత్ర, గణాంక అధికారి గీతా, ఉప గణాంక అధికారి ఇంద్రసేనారెడ్డి, చార్జ్ అధికారి మరియు మున్సిపల్ కమిషనర్ వెంకట్ కిషన్ రావు, సహాయ చార్జ్ అధికారి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.మాస్టర్ శిక్షకులు అమరేందర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్ మరియు ఫీల్డ్ శిక్షకులు ప్రసాద్, రామానుజం తదితరులు శిక్షణార్థులకు గృహ జాబితా తయారీ విధానం, మొబైల్ అనువర్తనం వినియోగం మరియు ఇతర సాంకేతిక అంశాలపై శిక్షణ అందించారు.క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలో వివరించి, శిక్షణను విజయవంతం చేసిన సిబ్బందిని అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సుందరరావు, భాస్కర్ దేశ్, శంకర్ రావు తదితరులతో పాటు మున్సిపల్ సిబ్బంది, పర్యవేక్షకులు, గణనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చివరగా జాతీయ గీతాలాపనతో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగిసింది.

నగరనిజం



# సమస్యల పరిష్కారానికి సహకరించండి

**ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకుంటే ప్రజా ఉద్యమం తప్పదు..**

**బీహెచ్ఈఎల్ యాజమాన్యానికి విన్నవించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**



నగర నిజం సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 21 రామచంద్రపురం డివిజన్ పరిధిలో గల బిహెచ్ఇఎల్ భూములకు సంబంధించి నెలకొన్న వివాదాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కాలయాపన చేస్తే ప్రజల నుండి వ్యతిరేకత ఎదురుకోవాల్సి వస్తుందని బిహెచ్ఈఎల్ యాజమాన్యానికి పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు.మంగళవారం ఉదయం బిహెచ్ఇయల్ ఈడి శ్రీనివాస్, ఏజిఎం సురన్ ప్రసాద్ లతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చించారు.ప్రధానంగా ఈఎస్ఐ చర్చి సమీపంలో గల బీరప్ప గుడిని బిహెచ్ఇయల్ పరిశ్రమ భూమిలో ఉందంటూ సంబంధిత అధికారులు తొలగించడం జరిగిందని తెలిపారు. ఇది మాత్రం సమంజసం కాదని.. పరిశ్రమ ఏర్పాటు చేయకముందు నుండి గుడి అక్కడే ఉందని తెలిపారు. వెంటనే అదే స్థలంలో గుడిని పునర్నిర్మాణం చేపట్టకపోతే ప్రజల నుండి తీవ్ర నిరసన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజల భావోద్వేగాలకు సంబంధించిన అంశాలలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.రామచంద్రపురం రాయసముద్రం చెరువు సుందరీకరణ అంశంలో ఎందుకు అడ్డుపడుతున్నారంటూ ప్రశ్నించారు. ప్రజోపయోగ అంశాలలో సహకరించాల్సింది పోయి అడ్డుకోవడం సమంజసం కాదని తెలిపారు. చెరువు సుందరీకరణ పనులకు ఎట్టి పరిస్థితుల్లో అడ్డంకులు తెలపవద్దని విజ్ఞప్తి చేశారు.ఈఎస్ఐ సమీపంలో గల క్రిస్టియన్ కమ్యూనిటీ స్మశాన వాటికలో కేవలం బీహెచ్ఈఎల్ ఉద్యోగులకు..వారి కుటుంబ సభ్యులకు మాత్రమే అంత్యక్రియలకు అనుమతిస్తున్నారని స్థానికులు తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందనితెలిపారు.స్థానికులకు సైతం అనుమతించాలని కోరారు. అదే విధంగా హిందూ స్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పనకు అభ్యంతరాలు తెలుపవద్దని కోరారు.ఈ అంశాలపై బుధవారం సాయంత్రం మరో మారు క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్లు పుష్ప నగేష్, అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్, ఐలేష్, రామచంద్రపురం పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# జనాభా దామాషా ప్రకారం స్థానిక,పార్టీ పదవులలో అవకాశాలు కల్పించాలి మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్

**సంగారెడ్డి లో కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ సమావేశం..**

**మంత్రులు దామోదర, కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్న నీలం...**



నగర నిజం సంగారెడ్డి ఏప్రిల్ 21 రాబోయే స్థానిక ఎన్నికలు, కాంగ్రెస్ పార్టీ పదవులలో జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని, సామాజిక న్యాయం పాటించినప్పుడే పార్టీకి క్షేత్రస్థాయిలో తిరుగులేని విజయం లభిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ స్పష్టం చేశారు. మంగళవారం సంగారెడ్డి పట్టణం లోని రెడ్లాస్ హోటల్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి సమక్షంలో జరిగిన ఈ భేటీలో జిల్లా రాజకీయ పరిణామాలు, ఎన్నికల వ్యూహాలపై కీలక చర్చ జరిగింది.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ, ఏ సామాజిక వర్గానికైనా వారి జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాధాన్యత కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల ఆకాంక్షలను గౌరవిస్తూ టిక్కెట్ల పంపిణీ జరగాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో పార్టీని బలోపేతం చేసేందుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు దక్కాలని ఆయన కోరారు.మంత్రులు దామోదర రాజనర్సింహమాట్లాడుతూ పార్టీ లో వర్గపోరు లేనప్పుడే పార్టీకి లాభం జరుగుతుందని అన్నారు, అందరినీ కలుపుకొని పార్టీని విజయపథంలో నడిపిస్తామని నేతలకు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో పటాన్చెరు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయ చైర్మన్ ఆంజనేయులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు శశికళ యాదవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్, టోపాజీ అనంత కిషన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కాట సుధా, కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మే 2 నుంచి విఠలేశ్వర స్వామి జాతర ఉత్సవాలు

**ఎమ్మెల్యే చేతుల మీదుగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ..**

**ఉత్సవాలకు ఆహ్వానించిన గ్రామ సర్పంచ్ అమర్‌నాథ్ రెడ్డి**



**నగరనిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 21 :మే నెల 2నుంచి యాలాల మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో విఠలేశ్వర జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఈ జాతర ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం గ్రామ సర్పంచ్ అమర్‌నాథ్ రెడ్డి, జాతర ఉత్సవ కమిటి సభ్యులు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వచ్చేనెల 2, 3, 4వ తేదిలలో జరిగే విఠలేశ్వర జాతర ఉత్సవాలకు హాజరు కావాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా జాతర ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరింపజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విఠలేశ్వర స్వామి జాతర ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా 4వ తేదిన జాతర ఉత్సవాలకు హాజరవుతున్నట్లు హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నర్సిములు, గ్రామస్తులు భీంరెడ్డి, వడ్లదామోదర్, అయ్యగళ్ళ భీమయ్య, మేకలరాజు, రవిందర్ రెడ్డి, ఈడిగి రాజు, శ్రీధర్ రెడ్డి, జగదీష్, నర్సిములు తదితరులు ఉన్నారు.**

# చైతన్యపురిలో దోమల నివారణ చర్యలు 14వ రోజు విజయవంతం







ఎల్బీనగర్, ఏప్రిల్ 21 (నగర నిజం): ఎల్బీనగర్ పరిధిలోని చైతన్యపురి డివిజన్‌లో దోమల నివారణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. 14వ రోజుకు చేరుకున్న ఈ చర్యలు విజయవంతంగా సాగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా న్యూ మారుతీనగర్, చైతన్యపురి, వినాయక్ నగర్ కాలనీలలో రెండోసారి ఫాగ్గింగ్ నిర్వహించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్థానిక బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి సొంత నిధులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. కాలనీవాసుల అభ్యర్థన మేరకు చేపట్టిన ఈ ఫాగ్గింగ్ చర్యలకు మంచి స్పందన లభించింది. దోమల సమస్య కొంతవరకు తగ్గిందని స్థానికులు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవడం అభినందనీయం అని కాలనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి కాలనీ అధ్యక్షులు కృష్ణమూర్తి, సెక్రటరీ రామారావు, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ చంద్రకుమార్, బీఆర్ఎస్ నాయకురాలు సునీలా రెడ్డి, నాయకులు జలంధర్, సాయి, నరేష్, శ్రీధర్, కృష్ణ, చింటు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కర్నె అరవింద్ దశదిన కార్యక్రమం బీఆర్ఎస్ నాయకుల నివాళి



ఎల్బీనగర్, ఏప్రిల్ 21 (నగర నిజం):బీఆర్ఎస్ నాయకుడు కర్నె అరవింద్ దశదిన కార్యక్రమం సందర్భంగా ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ ఇబ్రహీంపట్నంలో స్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అరవింద్ వ్యక్తిత్వం, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని ప్రస్తావించారు. "శాసన మండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి" మాట్లాడుతూ, అరవింద్ యువ నాయకుడిగా పార్టీ అభివృద్ధికి కృషి చేశారని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ కుటుంబ సభ్యులకు పరామర్శలు తెలియజేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివ ప్రకాష్, సల్వాచారి, శరత్ రాజు, పోరండ్ల కౌశిక్, పవన్, నీళ్ళ లింగస్వామి తదితరులు అరవింద్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, అరవింద్ జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ నివాళులు అర్పించారు.

# బేయిల్ కోసం లంచం డిమాండ్ చేసిన మహిళా పోలీస్ అధికారులను ఏసీబీకి పట్టించిన బీఆర్ఎస్ కౌన్సిలర్ ఈర్షాద్



నగరనిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 21::బేయిల్ కోసం లంచం డిమాండ్ చేయడంతో అవినీతి పోలీసులను ఏసీబీకి పట్టించినట్లు తాండూరు మున్సిపల్ కౌన్సిలర్ ఈర్షాద్ తెలిపారు.ఇటీవల తన కుటుంబంలో జరిగిన సంఘటనపై కొందరు వ్యక్తులు తప్పుదారి పట్టించి తనపై వికారాబాద్ మహిళ పోలీస్టేషన్‌లో సెక్షన్ 498ఏ కింద కేసులు నమోదు చేయించారని తెలిపారు. ఇందులో స్టేషన్ బేయిల్ మంజూరు కోసం ఒక్కొక్కరికి రూ. 10వేల చొప్పున రూ.60వేలు లంచం డిమాండ్ చేసినట్లు తెలిపారు.లంచం పేరుతో అవినీతిని సహించలేక.. సంబంధిత అధికారులపై ఏసీబీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు అధికారులు దాడులు నిర్వహించి.. అవినీతి పోలీసులను అదుపులోకి తీసుకున్నారని తెలిపారు.ఈ సంఘటనే కాకుండా గతంలో లంచం డిమాండ్ చేసిన 5 మంది అధికారులను చట్టం ముందు నిలబెట్టడంలో నేను భాగస్వామి అయినట్లు తెలిపారు. వ్యక్తిగతంగా కాకుండా ప్రజల కోసం, న్యాయం కోసం తాను బాధ్యతగా పోరాటం చేస్తానని ఈర్షాద్ తెలిపారు.

# తిమ్మాయిపల్లి విఠలేశ్వర స్వామి జాతర ఉత్సవానికి..ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డిని ఆహ్వానించిన... తిమ్మాయిపల్లి గ్రామ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 21 ::వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం తిమ్మాయపల్లి గ్రామంలో వచ్చే నెల మే 2,3,4 వ తేదీలలో జరిగే శ్రీ విఠలేశ్వర స్వామి జాతర మహోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ వి పట్నం మహేందర్ రెడ్డిని తిమ్మపల్లి గ్రామ సర్పంచ్, గ్రామస్తులు ఆహ్వానించారు.ఈ సందర్భంగా విఠలేశ్వర స్వామి జాతర మహోత్సవ పోస్టర్ ను ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.తదనంతరం మే 4 న జరిగే జాతర మహోత్సవానికి ఆహ్వానించారు.అందుకు వారు తప్పకుండా హాజరౌతానని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమర్ నాథ్ రెడ్డి, ఉపసర్పంచ్ నర్సిములు గ్రామస్తులు భీంరెడ్డి, వడ్ల దామోదర్, అయగాళ్ళ భీమయ్య , మేకల రాజు, రవిందర్ రెడ్డి, ఈడిగి రాజు, శ్రీధర్ రెడ్డి, జగదీష్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# లెన్స్‌కార్ట్ సీఈవో వ్యాఖ్యలపై నిరసన కొత్తపేటలో బీజేపీ నాయకుల ఆగ్రహం

**ఉద్యోగులకు బొట్టు పెట్టి సంప్రదాయాల ప్రాముఖ్యత చాటిన నాయకులు**




ఎల్బీనగర్, ఏప్రిల్ 21 (నగర నిజం): లెన్స్‌కార్ట్ సీఈవో పీయూష్ బన్సాల్ ఇటీవల చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొత్తపేట డివిజన్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ తన కార్యకర్తలతో కలిసి లెన్స్‌కార్ట్ దుకాణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా షాపులో పనిచేస్తున్న ఉద్యోగులకు బొట్టు పెట్టి హిందూ సంప్రదాయాల ప్రాముఖ్యతను తెలియజేశారు. హిందూ సంస్కృతిని గౌరవించాలని, ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ చేయకూడదని, ప్రజల భావాలను గౌరవించాలని నాయకోటి పవన్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్, జిల్లా నాయకులు వగ్గుల సుందర్ నారాయణ, కాటా విజయ గౌడ్, లావణ్య, శ్రీనివాస్ రెడ్డి, తిరుమల, వెంకట్ రెడ్డి, గట్టు మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## కొత్తపేటలో రోడ్ల సమస్యలపై అధికారులకు ఫిర్యాదు



ఎల్బీనగర్, ఏప్రిల్ 21 (నగర నిజం): కొత్తపేట డివిజన్‌లో నెలకొన్న రోడ్ల సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని స్థానిక నాయకులు కోరుతున్నారు. ఈ మేరకు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్‌ను మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ కలిసి పలు అంశాలను వివరించారు. డివిజన్ పరిధిలోని న్యూ సమతాపురి, ఎస్ఆర్ఎల్ కాలనీలలో స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులు పూర్తయ్యాక రోడ్లు దెబ్బతిన్నాయని, వెంటనే మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశముందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి సీసీ రోడ్ల నిర్మాణం అత్యవసరమని పేర్కొంటూ, పనులను త్వరితగతిన ప్రారంభించాలని కోరారు. దీనిపై స్పందించిన జోనల్ కమిషనర్ ఎస్ఆర్ఎల్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి అంచనాలు సిద్ధమవుతున్నాయని, త్వరలోనే ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. అలాగే మోహన్ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మరియు మారుతీనగర్ బుర్జు మైసమ్మ దేవాలయం పరిసర ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి కూడా అధ్వాన్నంగా ఉందని, అక్కడ కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని వినతి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

## తెలంగాణలో పారదర్శక జనగణనకు కట్టుదిట్టమైన చర్యలు





మెదక్, 21 ఏప్రిల్ (నగర నిజం) : దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణన ప్రక్రియను తెలంగాణలో పారదర్శకంగా చేపట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతీ హోలికేరి తెలిపారు. జనగణన ప్రక్రియపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు.మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని జెడ్పీ హై స్కూల్‌లో గణకులు, పర్యవేక్షకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారతీ హోలికేరి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణన మొదటి దశ మే 11 నుంచి జూన్ 9 వరకు జరుగుతుందని చెప్పారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి అయినట్లు తెలిపారు. గణకులు, పర్యవేక్షకులు గ్రామ స్థాయికి వెళ్లి 33 రకాల ప్రశ్నలకు సమగ్రంగా సమాచారం సేకరించాలని సూచించారు. ఖచ్చితమైన, సమగ్ర వివరాలతో జనగణన చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, స్థానిక తహసీల్దార్, అధికారులు పాల్గొన్నారు.

## నాగోల్ బండ్లగూడలో వి స్పోర్ట్స్ అకాడమీలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం






నాగోల్/నగర నిజం : నాగోల్ బండ్లగూడా లోని ఆనంది ఎంక్లేవ్ లో గల వి స్పోర్ట్స్ అకాడమీ ఇండోర్ అండ్ అవుట్ డోర్ గేమ్స్ లో అన్ని రకాలైన క్రీడలు నేర్పిస్తున్నారు. అదేవిధంగా సమ్మర్ క్యాంపు ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా వద్ద టెన్నిస్, క్రికెట్, స్విమ్మింగ్, బ్యాట్మెంటన్, యోగ, స్కేటింగ్, ఫుట్బాల్, టేబుల్ టెన్నిస్, జుంబా డాన్స్, అనుభవజ్ఞులైన ట్రైనర్స్ తో అందుబాటు ఫీజుతో నేర్పిస్తున్నట్లు తెలిపారు. అట్లాగే సమ్మర్ క్యాంప్ కూడా ప్రారంభమైందని 45 రోజులు ఉంటుందని అన్నారు. అందులో కంబో ప్యాక్ గా ప్రతి క్రీడపై స్విమ్మింగ్ కూడా నేర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి స్విమ్మింగ్ రావాలన్నదే ఉద్దేశంతో ప్రతి క్రీడపై స్విమ్మింగ్ నేర్పిస్తున్నట్లు తెలియజేశారు. వయసు నాలుగు సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు వారికి నేర్పిస్తామని అన్నారు. మీ పిల్లలు మంచి క్రీడాకారులుగా రాణించాలంటే వి స్పోర్ట్స్ అకాడమీ మంచి ప్లాట్ ఫామ్ అని అన్నారు. కావున ఈ చక్కటి అవకాశం అందరు వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 7032155500, 9030 968696 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సూచించారు.




## చిలుక మధుసూదన్ రెడ్డిపై ఆరోపణలు చేస్తే సహించం: యూత్ కాంగ్రెస్ నాయకులు మూల ప్రవీణ్ గౌడ్



బాటసింగారం, 21 ఏప్రిల్ (నగర నిజం) :గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డిపై అనుచిత ఆరోపణలు చేస్తే సహించబోమని యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ గౌడ్ హెచ్చరించారు. మాజీ చైర్మన్ రామ్ నర్సింహా గౌడ్ అవినీతి ఆరోపణలతో సస్పెండ్ అయిన వ్యక్తి అని, అలాంటి వ్యక్తి ప్రస్తుత చైర్మన్‌పై విమర్శలు చేయడం తగదని అన్నారు.అదివారం బాటసింగారం మార్కెట్ వద్ద నిర్వహించిన ముఖ్య సభ్యుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీహెచ్ భాస్కర చారి మాట్లాడుతూ.. రామ్ నర్సింహా గౌడ్ గతంలో దొంగ లైసెన్సులు జారీ చేసి కోట్ల రూపాయలు వసూలు చేసిన విషయం విచారణలో తేలిందని పేర్కొన్నారు. సుమారు 180 లైసెన్సుల జారీ ద్వారా భారీ స్థాయిలో అవినీతి జరిగిందని, అందుకే అతన్ని పదవి నుండి తొలగించారని వివరించారు.తనపై వచ్చిన ఆరోపణలను మరచి ఇప్పుడు ఇతరులపై విమర్శలు చేయడం సరైంది కాదని, మరోసారి చైర్మన్‌పై అనవసర ఆరోపణలు చేస్తే కఠినంగా స్పందిస్తామని హెచ్చరించారు. గతంలో జరిగిన అవినీతి వ్యవహారాలపై మళ్లీ లోతైన దర్యాప్తు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని పై అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు.గడ్డి అన్నారం మార్కెట్‌కు చెడ్డపేరు తీసుకువచ్చిన గత పాలనతో పోలిస్తే, ప్రస్తుత పాలకవర్గం మంచి గుర్తింపు తీసుకువచ్చిందని అన్నారు. ఇకపై అసత్య ఆరోపణలు చేస్తే సహించబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పన్యాల జైపాల్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, మేకం లక్ష్మి, దోమలపల్లి అంజయ్య, రఘుపతి రెడ్డి, నవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రిగానిపల్లి జెడ్డిపి స్కూల్ సిబ్బంది బడి పిలుస్తోంది కార్యక్రమం

**బడి పిలుస్తోంది కరిగానిపల్లి గ్రామం , పాఠశాల విద్యార్థుల ర్యాలీ**

**ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా ..**



నగర నిజం ప్రతినిధి అనంతపురం : గ్రామం లో ప్రవేట్ పాఠశాల లు వద్దు, ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని ఉపాధ్యాయులు, మరియు గ్రామ ప్రజలు,విస్తృత ప్రచారం.జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమే లక్ష్యంగా.. రానున్న విద్యాసంవత్సరంలో అధికశాతం విద్యార్థులను చేర్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. కరిగానిపల్లి గ్రామం లో ఏప్రిల్ 21 జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు . ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమే లక్ష్యంగా.. రానున్న విద్యాసంవత్సరంలో అధికశాతం విద్యార్థులను చేర్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. గ్రామాల్లో పర్యటిస్తూ.. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, బోధనపై అవగాహన కల్పించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకుగాను.. ఈ నెల 17 నుంచి ఉపాధ్యాయులు.. గ్రామాలు, పట్టణాల్లో బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 6 నుంచి 14 ఏళ్లలోపు పిల్లలను బడిలో చేర్పించేందుకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు.

## 7,439 విరాళాలు... ఒకే సంకల్పం... 15,000 ప్రాణాలకు ఊపిరి!



నగర నిజం ప్రతినిధి అనంతపురం : నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ప్రజా వేదిక వద్ద ఒక అద్భుతమైన మానవీయ గాథ ఆవిష్కృతమైంది. సాధారణంగా జరిగే వేడుకలకు భిన్నంగా, ఇది ఒక చారిత్రాత్మక రక్తదాన మహా యజ్ఞంగా మారి వేలాది మందికి ప్రాణదాతగా నిలిచింది.శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు నేతృత్వంలో జరిగిన ఈ మెగా రక్తదాన శిబిరం, కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా ఒక గొప్ప సామాజిక మైలురాయిగా నిలిచిపోయింది. ఎస్ ఆర్ సి ట్రస్ట్, ఎన్టీఆర్ ట్రస్ట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆర్డిటి మరియు ప్రభుత్వ ఆసుపత్రి సమన్వయంతో ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది.ఒకే లక్ష్యం -- లక్షలాది ఆశలుఈ శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిలోనూ ఒకే స్ఫూర్తి కనిపించింది. ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు, అలాగే పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చి 'జీవదాతలు'గా మారారు.ఈ మహత్కార్యం సాధించిన రికార్డులు ఇవేమొత్తం సేకరించిన రక్తం7,439 యూనిట్లుకాపాడబడే ప్రాణాలు లిసుమారు 15,000 మందికి పైగా"మనం ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు ఒక నిండు ప్రాణాన్ని నిలబెడుతుంది. ఈ ఒక్క రోజటి కృషి వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపబోతోంది."అపారమైన ప్రభావంప్రతి రక్తపు యూనిట్ ముగ్గురు ప్రాణాలను కాపాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఆ లెక్కన చూస్తే, ఈ ఒక్క చొరవ ద్వారా తల్లులు, చిన్నపిల్లలు, ప్రమాద బాధితులు మరియు అత్యవసర చికిత్సలో ఉన్న లిదాదాపు 15,000 మంది ప్రాణాలను కాపాడవచ్చు. రాబోయే వారాలు మరియు నెలల పాటు ఆసుపత్రులలో రక్త కొరతను తీర్చడానికి ఈ రక్తదానం ఎంతో కీలకం కానున్నాయి.జన్మదిన వేడుకలు అంటే కేవలం వేడుకలే కాదని, అవి సమాజానికి మేలు చేసే గొప్ప సందర్భాలు కావాలని ఈ కార్యక్రమం నిరూపించింది. మానవత్వానికి నిదర్శనంగా నిలిచిన ఈ రక్తదాన మహా యజ్ఞం మరెందరికో స్ఫూర్తిదాయకం...

# ఎస్ఎస్ స్కూల్ సర్టిఫికేషన్ డే ఘనంగా నిర్వహణ





ఇంజాపూర్, 21 ఏప్రిల్ (నగర నిజం) : ఇంజాపూర్‌లోని రోడ్ నెంబర్ 2 మిధాని కాలనీ 3వ బ్రాంచ్‌లో ఉన్న ఎస్ఎస్ స్కూల్‌లో సర్టిఫికేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి వారి ప్రతిభను ప్రోత్సహించారు.కార్యక్రమంలో చిన్నారులు పాటలు, నృత్యాలతో ఆకట్టుకుని హాజరైన వారిని అలరించారు. వారి ప్రదర్శనలు సందడి వాతావరణాన్ని సృష్టించగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెమొంట్లు అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ధరావత్ శ్రీనివాస్ మాట్లాడుతూ 2014లో స్థాపించబడిన ఈ సంస్థ అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ ప్రస్తుతం పలు శాఖలుగా విస్తరించిందన్నారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందిస్తున్న సహకారం ఎంతో ప్రోత్సాహకరమని తెలిపారు. భవిష్యత్తులో శంకర్పల్లి శాఖలో మధ్యాహ్న భోజన సదుపాయం ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో శంకర్పల్లి శాఖ ప్రధాన ఉపాధ్యాయుడు ధరావత్ సాయి తేజ, ఇంజాపూర్ ప్రధాన శాఖ ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# ఓఆర్ఆర్‌పై ఘోర ప్రమాదం..
## వనస్థలిపురానికి చెందిన ఇద్దరు మృతి





వనస్థలిపురం, 21 ఏప్రిల్ (నగర నిజం) :ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డుపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో వనస్థలిపురానికి చెందిన ఇద్దరు దుర్మరణం చెందారు. పోలీసుల వివరాల ప్రకారం సాహెబ్ నగర్ ప్రాంతానికి చెందిన విద్యుత్ ఉద్యోగి ప్రశాంత్ గౌడ్ (41) తన కుటుంబంతో కలిసి బైక్‌పై సూర్యగిరి ఎల్లమ్మ దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.రావిర్యాల సమీపంలో గుర్తు తెలియని వాహనం వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొనడంతో ప్రశాంత్ గౌడ్ తో పాటు ఆయన కుమారుడు శ్రీతన్ (11) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో భార్య వాణి, కుమార్తె శశిక తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన వారిని వెంటనే తుక్కుగూడలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన వాహనం కోసం గాలిస్తున్నారు.

# మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ అఖిల్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చేనేత నాయకులు
## చేనేత కార్మికుల సమస్యలపై చర్చ



ఎల్బీనగర్, 21, ఏప్రిల్ (నగర నిజం) : శ్రీ భావన ఋషి దేవా సహకార ఉత్పత్తి విక్రయ సంఘం లిమిటెడ్ నేతృత్వంలో మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అఖిల్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల సమస్యలను వివరించారు. చేనేత చేయూత, చేనేత బీమా, చేనేత భరోసా, చేనేత పెన్షన్,వర్క్ ఫర్ హోమ్ అండ్ లూమ్స్ వంటి కేంద్ర పథకాలు తెలంగాణలో సక్రమంగా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు అయినప్పటికీ కేంద్రం చేనేత రంగంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలిపారు. చేనేతకు పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రజా పాలనలో చేనేత కార్మికులకు లోన్లు మాఫీ చేయడం వంటి చర్యలు చేపట్టినట్లు గుర్తు చేశారు. ప్రతి లూమ్‌కు ఒక లక్ష రూపాయలు పూర్తి సబ్సిడీతో అందించి చేనేత కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.త్వరలో చేనేత సమస్యలను వినిపించేందుకు హ్యాండ్లూమ్ కమిషనర్, ముఖ్యమంత్రిని కలిసి అపాయింట్మెంట్ తీసుకుంటామని తెలిపారు. చేనేత కార్పొరేషన్ చైర్మన్ నియామకంపై చర్యలు తీసుకోవాలని కూడా కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్, లక్ష్మీనారాయణ, శ్రవణ్ ,గోపాల్, తెలంగాణ రాష్ట్ర చేనేత సంఘం అధ్యక్షుడు తాటి ఎల్లయ్య, నేత ,కార్యదర్శి తిరందాసు నరసింహ, కోశాధికారి గుండు ప్రభాకర్, కోడి సత్యనారాయణ, రవ్వ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు ఊరికే రావు
## బంగారం కొనుగోలులో జాగ్రత్తలు తప్పనిసరి



వనపర్తి, 22 ఏప్రిల్ (నగర నిజం) : బంగారం కొనుగోలు సమయంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. క్యారెట్ల వ్యవస్థపై అవగాహన లేకపోతే భారీ నష్టం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.బంగారాన్ని సాధారణంగా క్యారెట్లలో కొలుస్తారు. 24 క్యారెట్ బంగారం అత్యంత స్వచ్ఛమైనది. అయితే ఆభరణాల తయారీలో అది బలహీనంగా ఉండటంతో రాగి వంటి ఇతర లోహాలు కలిపి 22, 21, 18 క్యారెట్లుగా తయారు చేస్తారు. 22 క్యారెట్ బంగారంలో సుమారు 91.6 శాతం స్వచ్ఛమైన బంగారం ఉంటుంది. 916గా పిలిచే బంగారం ఇదే. 18 క్యారెట్ బంగారంలో కేవలం 75 శాతం మాత్రమే స్వచ్ఛమైన బంగారం ఉంటుంది.కొన్ని దుకాణాలలో 18 క్యారెట్ బంగారాన్ని 22 క్యారెట్ ధరకు విక్రయించే ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. అందుకే బంగారం ధర మాత్రమే కాకుండా, అది ఏ క్యారెట్‌కు సంబంధించినదో ఖచ్చితంగా తెలుసుకోవాలి.ఆభరణాల తయారీలో మజూరి, తరుగు అనే పేర్లతో అదనపు చార్జీలు వసూలు చేస్తారు. ఇవి ఆభరణం నమూనా, డిజైన్ ఆధారంగా మారుతాయి. కాబట్టి తక్కువ మజూరి, తరుగుతో మంచి ఆభరణాన్ని ఎంపిక చేసుకోవడం అవసరం.బంగారం కొనుగోలు సమయంలో తూకం కీలకం. చిన్న తేడా కూడా పెద్ద మొత్తంలో నష్టానికి దారితీస్తుంది. మిల్లీగ్రాముల వరకు లెక్కించే ప్రమాణిత తూనికలు ఉన్న దుకాణాలను మాత్రమే ఎంచుకోవాలి. అలాగే ఆభరణాల్లో ఉన్న రాళ్ల బరువును తొలగించి బంగారం బరువును లెక్కించడం తప్పనిసరి.హాల్‌మార్క్ ఉన్న బంగారు నగలను మాత్రమే కొనుగోలు చేయడం సురక్షితం. ఇందులో తయారీదారు వివరాలు, స్వచ్ఛత శాతం వంటి వివరాలు నమోదు అవుతాయి.అలాగే ప్రతి కొనుగోలుకు రసీదు తీసుకోవడం అత్యంత ముఖ్యం. బంగారం ధర, మజూరి, తరుగు వంటి వివరాలు రసీదులో స్పష్టంగా ఉండాలి. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు వచ్చినా ఈ రసీదు ఉపయోగపడుతుంది.